మహిళా పోరాట శక్తికి ప్రతీక ఐలమ్మ

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట
ఘనంగా చాకలి ఐలమ్మ జయంత్యుత్సవం

సిటీబ్యూరో, సెప్టెంబర్ 26(నమస్తే తెలంగాణ): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మహిళా పోరాట శక్తికి ప్రతీక అని జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట అన్నారు. చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని గురువారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కమిషనర్ ఆమ్రపాలి పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీర వనిత అని, రైతాంగ పోరాటానికి ఊపిరి పోసిన యోధురాలని కొనియాడారు. ఐలమ్మ చూపిన తెగువ, శౌర్యం, ధైర్యం ప్రతి ఒక్కరిలో ప్రేరణ కల్పించిందనిఅన్నారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా పేదల అభ్యున్నతి కోసం అందరూ పనిచేయాలని ఆమ్రపాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు రఘుప్రసాద్, యాదగిరిరావు, సీసీపీ శ్రీనివాస్, ఏసీపీ సుదర్శన్, డాక్టర్ రాంబాబు, సీపీ ఆర్ఓ మహ్మద్ ముర్తుజా అలీ, ఓఎస్‌డీ వేణుగోపాల్, ఏఎంసీ శారద, రమణ తదితరులు పాల్గొన్నారు.


చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన కమిషనర్ ఆమ్రపాలి కాట, ఉద్యోగులు

బీసీల కుల గణన జరిపి తీరుతాం

చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో మంత్రులు

రవీంద్రభారతి, సెప్టెంబర్ 26: బీసీలకు ఎక్కడ అన్యాయం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని, కుల గణన జరిగి తీరుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో బలహీన వర్గాల ఫెడరేషన్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. రవీంద్రభారతిలోని మెయిన్ హాల్‌లో చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ప్రభుత్వం గురువారం అధికారికంగా నిర్వహించింది. ఐలమ్మ జయంత్యుత్సవాల ఉత్సవ కమిటీ చైర్మన్ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వక్తలుగా మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, బస్వరాజు సారయ్య, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ నిజాం నిరకుశ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ మనందరికి స్ఫూర్తి దాయకమన్నారు. ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, సాయుధ పోరాటంలో దిశా నిర్దేశం చేసి యావత్ పీడిత వర్గాలకు అండగా ఉద్యమించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.

కలెక్టరేట్‌లో.. ఐలమ్మ జయంతి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 26(నమస్తే తెలంగాణ): వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ కదిరవన్ అన్నారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి ఘనంగా జరిగింది. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర వహించిందని చెప్పారు. తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఆశన్న, ఎస్సీ సంక్షేమ అధికారి పెరిక యాదయ్య, కోటజీ, రాజేందర్ పాల్గొన్నారు.

జల మండలిలో ఐలమ్మ జయంతి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 26(నమస్తే తెలంగాణ): ఖైరతాబాద్ జల మండలి ప్రధాన కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్డీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్‌లు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ధీర వనిత చాకలి ఐలమ్మ అని, ఎందరో మహిళలకు ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరవలేనిదని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్ – 2 స్వామి, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎం ప్రభు తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ఫార్మా జాబ్ మేళా

సిటీబ్యూరో, సెప్టెంబర్ 26(నమస్తే తెలంగాణ): ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 30న ఫార్మసీ రంగంలోని పలు ఉద్యోగాల కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో డిప్యూటీ చీఫ్ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మాసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ తదితర ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్టు చెప్పారు. ఫార్మసీ, డిగ్రీ అర్హత కల్గిన అభ్యర్థులు ఇందుకు హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నం.82476 56356.

నేడు కొలువుదీరనున్న సరస్ మేళా

సిటీబ్యూరో, సెప్టెంబర్ 26(నమస్తే తెలంగాణ): పీపుల్స్ ప్లాజాలో ఈ నెల 27 నుంచి అక్టోబర్ ఏడో తేదీ వరకు సరస్ మేళా జరగనుంది. మహిళ స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన సామగ్రి అందుబాటులో ఉండనుంది. సుమారు 250 స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రధానంగా చేనేత ఉత్పత్తులు, హ్యాండ్‌క్రాఫ్ట్స్, వెదురు, తంగతో తయారు చేసిన వస్తువులను అమ్మనున్నారు. గృహ అలంకరణలు, కొయ్య బొమ్మలు, లోహ వస్తువులు, మట్టి గాజులు తదితరాలు అందుబాటులో ఉండనున్నాయి. సెర్ఫ్ ఆధ్వర్యంలో ఈ మేళా జరగనుందని నిర్వాహకులు తెలిపారు.

పరిశ్రమల రంగం అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

మాదాపూర్, సెప్టెంబర్ 26: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన అనాలిటికా అనకాన్ ఇండియా, ఇండియా ల్యాబ్ ఎక్స్‌పో, ఫార్మా ప్రో ప్యాక్ ఎక్స్‌పో 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు విచ్చేసి మెస్సె ముంచెన్ ఇండియా సీఈఓ భూపేందర్ సింగ్, ఐపీఎంఎంఏ అధ్యక్షుడు హర్షిత్ షా, ఫార్మెక్సిల్ చైర్మన్, డాక్టర్ ఎస్వీ వీరమణిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు వనరులు ఏర్పాటు చేసేందుకు నిత్యం కృషి చేస్తుందన్నారు. అభివృద్ధికి ఎంఎస్ఎంఈల అవసరం ఎంతో అవసరమన్నారు. మన దేశంలో సంస్థలు ప్రపంచ దేశాలతో పోటీపడేలా, స్వతహాగా సంస్థలు అభివృద్ధి చెందేలాగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఈ ఏడాది శాస్త్రీయ, ప్రయోగశాల, ఫార్మా రంగాలలో భారతదేశ వృద్ధిని మరింత పెంపొందించడంలో కీలక పాత్ర వహించినట్లు తెలిపారు. భారత ఫార్మా రంగ ప్రతిష్టాత్మక లక్ష్యాలను గుర్తు చేస్తూ ప్రపంచ ఔషధ ఉత్పత్తిలో భారత్ ప్రస్తుతం 35% సహకారం చేస్తుండగా రానున్న రోజుల్లో 50%కి చేరుకోనున్నట్లు ఆకాంక్షించారు. పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా జీనోమ్ వ్యాలీ నాలుగో దశ వంటి ప్రత్యేక జోన్ల వృద్ధి గురించి వివరిస్తూ లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ప్రపంచ విస్తరణలో తెలంగాణ బలమైన భాగస్వామిగా ఉందన్నారు. ఈ నెల 28వ తేదీ వరకు కొనసాగనున్న ప్రదర్శనలో 500 లకు పైగా ఎగ్జిబిటర్లు, ఏడు వేలకు పైగా ఉత్పత్తులు, 120కి పైగా కొత్త ఉత్పత్తులు కొలువుదీరగా, 70కి పైగా దేశాల నుంచి 25వేల మందికి పైగా విచ్చేయనున్నట్లు తెలిపారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

ఎస్బీఐ ఫౌండేషన్ నుంచి ఆశా స్కాలర్‌షిప్స్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 26(నమస్తే తెలంగాణ): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఆశా స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నామని ఎస్బీఐ గ్రూపు చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్కాలర్‌షిప్‌లను సుమారు 10వేల మంది ప్రతిభావంతులకు అందజేస్తున్నామన్నారు. ఎస్బీఐ ఫౌండేషన్ అందజేస్తున్న స్కాలర్‌షిప్‌ల ద్వారా పేద విద్యార్థుల్లో ప్రతిభ ఉన్న వారు ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం కలుగుతుందన్నారు. 6వ తరగతి నుంచి మొదలుకొని పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు రూ.15 వేల నుంచి రూ.20 లక్షల వరకు విద్యార్థులు లబ్ది పొందుతారన్నారు. ఏడాదికి రూ.3 లక్షల కన్నా తక్కువ ఆదాయం ఉన్న వారి కుటుంబాలను గుర్తించి, వారి పిల్లల చదువుల కోసం ఆశా స్కాలర్‌షిప్‌లను ఎస్బీఐ ఫౌండేషన్ అందజేస్తోందని, ఇప్పటి వరకు రెండు విడతలు అందజేశామని, ఇది మూడో విడత కార్యక్రమమని ఆయన తెలిపారు.

నేడు వండర్ లాలో కొత్త రైడ్స్ ప్రారంభం

సిటీబ్యూరో, సెప్టెంబర్ 26(నమస్తే తెలంగాణ): నగరవాసులను అలరించేందుకు వండర్ లా ఎమ్యూజ్‌మెంట్ పార్కులో కొత్త రైడ్స్‌ను ప్రారంభిస్తున్నామని వండర్ లా హాలిడేస్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె.చిట్టిలపల్లి తెలిపారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ఔటర్ రింగు రోడ్డు ఎగ్జిట్–14 సమీపంలో ఉన్న వండర్ లా హైదరాబాద్ పార్కులో కొత్తగా ఏర్పాటు చేసిన రైడ్స్‌ను సినీ నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రారంభిస్తున్నారని తెలిపారు.

అవయవదానం వల్ల పునర్జన్మ కల్పించే అవకాశం

ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్

డాక్టర్ రవి సుందర్‌కు సన్మానం చేస్తున్న ఓఎంసీ ప్రిన్సిపాల్ డా. నరేంద్ర కుమార్, సూపరింటెండెంట్ డా.రాకేశ్ సహాయ్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం డా. మధుసూదన్

సుల్తాన్‌బజార్, సెప్టెంబర్ 26: అవయవదానం వల్ల ఇతరులకు పునర్జన్మ ప్రసాదించే అవకాశం ఉంటుందని ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఉస్మానియా దవాఖానాలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ సహాయ్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవయవదానంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన డాక్టర్ రవి సుందర్(46) సూర్యాపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జనరల్ సర్జరీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. గత నెలలో హఠాత్తుగా వైరల్ ఇన్‌ఫెక్షన్, తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆయన కాలేయం పూర్తిగా దెబ్బతినడంతో కాలేయ మార్పిడి చేయాలని వైద్యులు నిర్ధారించారు. రవి సుందర్ కుటుంబీకుల్లో వ్యక్తుల నుంచి కాలేయం కొంత భాగాన్ని సేకరించి అమర్చేందుకు రక్త నమూనాలు సరిపోలేదన్నారు. అదే సమయంలో మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలానికి చెందిన గుంత చెన్నయ్య(25) గత నెల 26వ తేదీన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఉస్మానియాలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయ్యాడు. కాగా, ఉస్మానియా వైద్యులు, జీవన్‌దాన్ ట్రస్టు సభ్యుల సహకారంతో చెన్నయ్య తండ్రి గోపాల్‌తో పాటు కుటుంబీకులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. దీంతో కుటుంబీకులు అవయవ దానం చేసేందుకు అంగీకరించారు. చెన్నయ్య శరీరంలో నుంచి సేకరించిన కాలేయాన్ని డాక్టర్ రవి సుందర్‌కు అమర్చి కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఇటీవలే కోలుకున్న ఆయనను గురువారం డిశ్చార్జి చేసి ఇంటికి పంపించారు. ఈ శస్త్ర చికిత్స కార్పొరేట్‌లో 40 లక్షల ఖర్చు అవుతుందని ఉస్మానియాలో ఆరోగ్యశ్రీ సేవలతో పూర్తిగా ఉచితంగా చేసినట్లు డాక్టర్ మధుసూదన్ తెలిపారు. సమావేశంలో పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్తులో కాలానికి అనుగుణమైన ఉద్యోగాలు

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస రాజు

మాదాపూర్, సెప్టెంబర్ 26: శాశ్వత ఉద్యోగాలకు త్వరలోనే స్వస్తి పలుకుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగం చేసే పద్ధతులు భవిష్యత్‌లో రానున్నాయని, సంస్థాగత లక్ష్యాలను సాధించడంలో హెచ్ఆర్ పాత్ర వ్యూహాత్మక భాగస్వామిగా మారనుందని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ చైర్మన్, ఐ ల్యాబ్స్ క్యాపిటల్ ఫౌండర్, చైర్మన్ శ్రీనివాస్ రాజు చింతలపాటి అన్నారు. మాదాపూర్‌లోని ఆవాస హోటల్‌లో ఎఫ్ ఐసీసీఐ (ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) ఆధ్వర్యంలో ఎవాల్వింగ్ వర్క్ ప్లేసులు, వర్క్ ఫోర్స్, వర్క్ అవుట్ పుట్, వర్క్ ఎథోస్‌కు అనుగుణంగా చేపట్టిన థీమ్‌తో నిర్వహించిన 'ది హెచ్చార్ ఎవాల్యూయేషన్ సమ్మిట్ 2024' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ చైర్మన్, ఐ ల్యాబ్స్ క్యాపిటల్ ఫౌండర్, చైర్మన్ శ్రీనివాస రాజు చింతలపాటి విచ్చేసి టీఎంఐ గ్రూప్ చైర్మన్ టి.మురళీధరన్, ఆప్టిమస్ గ్రూప్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, శ్రీనిధి యూనివర్సిటీ అధ్యక్షుడు అభిజిత్ రావు, ఎఫ్ఐసీసీఐ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ కో చైర్మన్ రామరాజుతో కలిసి గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాశ్వత ఉద్యోగాలకు త్వరలోనే స్వస్తి పలుకుతున్నా, కాలానికి అనుగుణంగా మారనున్న ఉద్యోగం చేసే పద్ధతులు మున్ముందు రానున్నాయన్నారు. సంస్థాగత లక్ష్యాలను సాధించడంలో హెచ్ఆర్ పాత్ర వ్యూహాత్మక భాగస్వామిగా మారిందన్నారు. తయారీ రంగంలో ఉన్నటువంటి సరఫరా గొలుసు నిర్వహణ పద్ధతి మానవ వనరులు, నైపుణ్యాల రంగంలోనూ వస్తే బాగుటుందని, భవిష్యత్‌లో పూర్తి సమయం ఉద్యోగం చేసే పద్ధతులు మార్పులు రానున్నాయని, పరిస్థితికి అనుగుణంగా సులభంగా మారే ఉద్యోగులు అధికమవుతారన్నారు. 2029 నుంచి 2030 వరకు భారతదేశంలో గిగ్ వర్క్ ఫోర్స్ 7.7 మిలియన్ల నుంచి 23.6 వరకు లేదా వ్యవసాయేతర శ్రామిక శక్తిలో 6.7%కి పెరుగుతుందని నీతి ఆయోగ్ అంచనా వేసినట్లు తెలిపారు.

లడ్డూ అపవిత్రత మనోభావాలను దెబ్బ తీసింది

వీహెచ్‌పీ రాష్ట్ర జాతీయ అధికార ప్రతినిధి ఆర్.శశిధర్

సమావేశంలో మాట్లాడుతున్న వీహెచ్‌పీ రాష్ట్ర జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, బాలస్వామి, జగదీశ్వర్‌లు

సుల్తాన్ బజార్, సెప్టెంబర్ 26: తిరుమల తిరుపతి లడ్డూ అపవిత్రత హిందువుల మనోభావాలను గాయపరిచిందని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జగదీశ్వర్‌లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు కోఠిలోని వీహెచ్‌పీ ప్రధాన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, లడ్డూ తయారీలో గొడ్డు కొవ్వు, పంది కొవ్వు, చేపల మాంసం వంటి వ్యర్థాలను ఉపయోగించడంతో తిరుమల తిరుపతికి తీవ్రమైన పాపం తలపెట్టారని మండిపడ్డారు. తిరుమల తిరుపతిలో చేసిన మహాపాపాన్ని సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 30వ తేదీ సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయాల ముందు శాంతియుత నిరసన చేపట్టి వినతి పత్రాలు సమర్పించడంతో పాటు ప్రధాన కూడళ్ళలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేయాలని అన్నారు.

సంగీత విధ్వాంసులకు సంకల్పం ప్రధానం

జ్యోతి ప్రజ్వలన చేసి సంగీత, నాట్య పోటీలను ప్రారంభిస్తున్న డా. కేవీ రమణా చారి, పుంజాల అలేఖ్య, జి.వసుంధర

రవీంద్రభారతి, సెప్టెంబర్ 26: సంగీత విద్వాంసులకు సంకల్పం ముఖ్యమని, ఈ సమాజంలో ఎంతకాలం బతుకుతాము అని కాదు.. ఏమి సాధించామనే సంకల్పంతో సంగీత విద్వాంసులు సంగీతం, నాట్యం కోసం కృషి చేయాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు (ఐఏఎస్–ఠి) డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. నవ్య నాటక సమితి, తెలంగాణ సంగీత నాటక అకాడమి ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలో 49వ ఆల్ ఇండియా సంగీతం, నాట్యం–24 పోటీల కార్యక్రమం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు యూవీఎల్ ఆనంద్ సభాధ్యక్షత వహించిన కార్యక్రమానికి రమణాచారి, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల, తెలంగాణ రాష్ట్ర ట్రేజరి అకౌంట్ ఉప సంచాలకులు జి.వసుంధరలు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి సంగీతం, నాట్యంలో ప్రతిభ కనభరిచిన 140 మంది కళాకారులకు ప్రతిభ పురస్కారాలను బహూకరించారు. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ రవీంద్రభారతి వేదిక నుంచి ఎందరో గొప్ప సంగీత విద్వాంసులు పాల్గొన్నారని చెప్పారు.

ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలి : సీపీఎం

మహాసభలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు బాలరాజు

వలిగొండ, సెప్టెంబర్ 26 : చిన్న, సన్నకారు రైతులు నష్టపోకుండా ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన పార్టీ 18వ మహాసభలో ఆయన మాట్లాడారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మారుస్తామని ఎన్నికల ముందు హామీలిచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. రైతులను మోసం చేస్తున్న పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, నాయకులు ముత్యాలు, సురేందర్, బుచ్చిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహ, వెంకటేశ్, మారయ్య, మల్లేశం, కిష్టయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

విగ్రహం ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలి

భువనగిరి అర్బన్ : భూదాన్ పోచంపల్లి మండలం భీమనపల్లిలో బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుంగడులను అరెస్టు చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బాసాని మహేందర్ అన్నారు. పట్టణంలోని వినాయక చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి గురువారం పూలమాల వేసి మాట్లాడారు. నాయకులు గంధమల్ల లింగస్వామి, బట్టు రామచంద్రయ్య, నగేశ్, మహేందర్ పాల్గొన్నారు.

సీసీఎంబీ ఓపెన్ డేకు అనూహ్య స్పందన

సిటీబ్యూరో, సెప్టెంబర్ 26(నమస్తే తెలంగాణ): సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యూలర్ బయాలజీ (CCMB)లో గురువారం నిర్వహించిన ఓపెన్ డేకు అనూహ్య స్పందన వచ్చింది. విద్యార్థుల్లో వైజ్ఞానిక జిజ్ఞాసను పెంపొందించేలా ఏటా నిర్వహించే ఈ వేడుకకు నగరంతో పాటు ఏపీ, మహారాష్ట్రకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు విద్యార్థులతో సంభాషించి జీవశాస్త్రంపై అవగాహన కల్పించారు. దాదాపు 7000 మంది హాజరు కాగా, పరిశోధన కేంద్రంలోని లేబోరేటరీ, ఉపకరణాలు, సూక్ష్మజీవుల నిర్మాణం వంటి అంశాలను ప్రయోగాత్మకంగా సీసీఎంబీ ప్రదర్శించింది. అధ్యయనం చేయబడిన వివిధ జీవుల కణాలను తయారు చేసే అణువులకు సంబంధిత జీవావరణ అంశాలకు అవగాహన కల్పించారు. ''జీబ్రాఫిష్, ఫ్రూట్ఫ్లై, స్కార్పియన్స్, మిల్లిపెడ్స్, ఎలుకలు, ఎలుకలు, ఈస్ట్, వైరస్, బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులను కూడా శాస్త్రవేత్తలు ఎలా అధ్యయనం చేస్తారనే విషయాన్ని తెలుసుకున్నాము'' అని ఓపెన్ డేలో పాల్గొన్న విద్యార్థులు చెప్పారు. అంతే కాకుండా, లైఫ్ సైన్స్ రంగంలో ఎలా పారిశ్రామికవేత్తగా ఎదగాలనే అంశాలను విద్యార్థులకు వివరించారు. నగరంలో పలు పాఠశాలల పరిధిలో పరీక్షలు జరుగుతున్నప్పటికీ ఓపెన్ డేకు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లుగా తెలిపారు. సైంటిఫిక్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్లో ఎలాంటి అధ్యయనాలు జరుగుతాయనే విషయం నేరుగా తెలుసుకునేందుకు ఓపెన్ డే సహకరిస్తుందని సీసీఎంబీ పేర్కొంది. దీంతో జీవశాస్త్రంపై విద్యార్థి దశ నుంచే ఆసక్తిని పెంచుకునే అవకాశం కలుగుతుందని పలువురు ఉపాధ్యాయులు వివరించారు.

బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత పాటించాలి : సీపీఐ

బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు

రాజాపేట, సెప్టెంబర్ 26 : మండలంలోని బేగంపేట వాగులో బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. గురువారం బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, ఉన్నతాధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, నాయకులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో చిన్నకందుకూరు విద్యార్థుల ప్రతిభ

క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మోటకొండూర్, సెప్టెంబర్ 26 : యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల 20, 21 తేదీల్లో జరిగిన 68వ మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచారు. అండర్–14 బాలికల విభాగంలో ఖోఖో, వాలీబాల్‌లో ప్రథమ, కబడ్డీలో ద్వితీయ స్థానంలో నిలిచారు. అండర్–17 బాలికల విభాగంలో ఖోఖో ప్రథమ, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే